## కుమ్రం భీం వర్ధంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

టేకులపల్లి, అక్టోబర్ 29: ఆదివాసీ గిరిజన యోధుడు కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా ఆయనకు తుడుం దెబ్బ, ఏఈడబ్ల్యూసీఏ నాయకులు ఆదివారం నివాళులర్పించారు. టేకులపల్లిలోని విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మెట్ల పాపయ్య, కల్తీ సత్యనారాయణ, బుగ్గ రామనాథం, లక్ష్మీ నారాయణ, రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపరులు, అక్రమార్కులపై కఠిన చర్యలు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 29: సింగరేణి సంస్థలో ఎవరైనా అవినీతిపరులుగా, అక్రమార్కులుగా తేలితే.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ హెచ్చరించారు. జీఎం కార్యాలయంలో ఆదివారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. సింగరేణివ్యాప్తంగా అక్టోబర్ 30 నుంచి నవంబర్ 5 వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవినీతిని అరికట్టేందుకు నగదురహిత విధానం, సీసీ కెమెరాలు, కార్యాలయాల్లో బయోమెట్రిక్ ప్రవేశపెట్టినట్లు చెప్పారు.

## ఉత్పత్తి వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలి


మ్యాప్ పరిశీలిస్తున్న డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 29: వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించాలని సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. జేకే 5 ఓసీ ఉపరితల గనిలో ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో కలిసి ఆదివారం పర్యటించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక వివరాలను తెలుసుకున్నారు. రవాణా, ఓబీ లోడింగ్, బ్లాస్టింగ్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో అవరోధాలు ఎదురవకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఉద్యోగులు సమష్టి కృషితోవార్షిక లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. మ్యాన్ పవర్, యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఉత్పత్తయిన బొగ్గును ఎప్పటికప్పుడు రవాణా అయ్యేలా చూడాలని చెప్పారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాలో అధికారు ల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు. అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, శివప్రసా ద్, చిన్నయ్య, నాగేశ్వరరావు, అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సభను కార్మికులు విజయవంతం చేయాలి

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 29: నవంబర్ 1న జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభకు సింగరేణి కార్మికులంతా విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి లాభాలకు సీఎం కేసీఆర్ కృషే కారణమన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలోని ఉద్యోగులకు అనేక సంక్షేమ వరాలు అందిస్తూ బాసటగా నిలుస్తున్నారని అన్నారు. ఉచిత కరెంటు, 32 శాతం లాభాల వాటా, కారుణ్య నియామకాలు, గృహానికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణం, ఎక్స్‌టర్నల్ రిక్రూట్‌మెంట్ ద్వారా 6,000 మందికి ఉద్యోగాలు, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ వంటివి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమయ్యాయని వివరించారు. రానున్న కాలంలో సింగరేణి సంస్థ మరింత పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణ బొగ్గు.. దేశానికి వెలుగులు పంచుతున్నదన్నారు. నవంబర్ 1న సీఎం సభకు ఏరియాలోని కార్మికులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 29: సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభకు ప్రజలు తరలి రావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేష్ కోరారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. నవంబర్ 1న బొజ్జాయిగూడెం పంచాయతీలోని మోదుగుల గూడెం వద్ద సభ ఉంటుందన్నారు.

## బంగారం చోరీ

వైరా టౌన్, అక్టోబర్ 29: వైరా బస్టాండ్‌లో 14 తులాల బంగారం చోరీ అయింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఏపీలోని ఎన్‌టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగంచిప్రోలు గ్రామస్తురాలు మండలం సీతామహాలక్ష్మి, వైరా మండలంలో ఆదివారం శుభకార్యానికి హాజరయ్యారు. ఇంటికి వెళ్లేందుకు వైరా బస్టాండ్ వద్ద జగ్గయ్యపేట బస్సు ఎక్కారు. ఆ తర్వాత ఆమె తన బ్యాగును చూసుకుంటే.. అందులోని 14 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. బస్సు ఎక్కుతున్నప్పుడే చోరీ అయినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు విచారణ చేపట్టారు.


ఇల్లెందు రూరల్: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే హరిప్రియానాయక్


టేకులపల్లి: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే హరిప్రియానాయక్

# జై బీఆర్‌ఎస్..!

**నినాదంతో మార్మోగుతున్న గిరిజన తండాలు**

**న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి చేరిక**

**సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే హరిప్రియానాయక్**

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 29: 'జై బీఆర్‌ఎస్' నినాదాలతో గిరిజన తండాలు మార్మోగుతున్నాయి. మండలంలోని పోలారం పంచాయతీ సీత్లా తండా గ్రామంలో ఎమ్మెల్యే హరిప్రియానాయక్ ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన 30 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్యే హరిప్రియ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఇతర పార్టీలకు చెందిన వారు ఆకర్షితులవుతున్నారని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటూ బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. అభివృద్ధి వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని చెప్పడానికి ఇదొక నిదర్శనమని అన్నారు. తాను ప్రచారానికి వెళ్లిన ప్రతిచోటా ప్రతి ఒక్కరూ 'జై కేసీఆర్', 'జై బీఆర్‌ఎస్' నినాదాలు చేస్తుండడం.. తెలంగాణ రథ సారథిపై ఉన్న ప్రేమకు తార్కాణమని చెప్పారు. పార్టీలో చేరిన వారందరూ గెలుపు కోసం కృషి చేయాలని కో రారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు రంగనాథ్, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, నాయకులు చింటు, ఘాజీ, గిన్నారపు మహేందర్, కమల, హనుమ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో యువకుల చేరిక

టేకులపల్లి, అక్టోబర్ 29: మండలంలోని గొల్లపల్లి పంచాయతీకి చెందిన యువకులు ఆదివారం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ సమక్షంలో గులాబీ గూటికి చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బొమ్మనపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి ఎమ్మెల్యే హరిప్రియానాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు మాలోత్ పూల్‌సింగ్ నాయక్, బానోత్ శంకర్, నల్లమస నరేందర్, వాసు, వెంకటేష్, భూక్యా రాజా, బాలాజీ, లావుడ్యా నరేష్,శ్రీశైలం, రాంబాబు, లకావత్ వంశీ, కేలోత్ పృథ్వి పాల్గొన్నారు.


వైరా టౌన్: 14వ వార్డు సభలో మాట్లాడుతున్న మదన్‌లాల్


కారేపల్లి: ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# కాంగ్రెస్ వస్తే.. కరెంటు కష్టాలు

**వైరా బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్**

వైరా టౌన్, అక్టోబర్ 29: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవని వైరా బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ హెచ్చరించారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. వైరా 14వ వార్డులోని ఇందిరానగర్ కాలనీలో ఆదివారం కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మదన్‌లాల్ మాట్లాడారు. వైరా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల మండలాల్లో అత్యధికంగా దళితులు ఉన్నారని అన్నారు. ఈ రెండు మండలాలకు దళితబంధు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, నాయకులు పమ్మి తిరుమలరావు, మాదినేని దుర్గాప్రసాద్, మాచర్ల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మదన్‌లాల్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం

కొణిజర్ల, అక్టోబర్ 29: బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు–నాయకులు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పోట్ల శ్రీనివాసరావు, శీలం కవిత తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి, అక్టోబర్ 29: మండలంలో ఆదివారం నాయకులు–ప్రజాప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మాలోత్ శకుంతల, వాంకుడోత్ జగన్, పెద్దబోయిన ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేష్, ఉన్నం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైరా రూరల్, అక్టోబర్ 29: వైరా మండలం దాచాపురం గ్రామంలో సొసైటీ డైరెక్టర్ అయిలూరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గూడూరు రామశేషిరెడ్డి, ముక్కర పుల్లారెడ్డి, చెన్నారెడ్డి, వేల్పుల వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. పాలడుగు గ్రామంలో జరిగిన ప్రచారంలో ఉపసర్పంచ్ గుండెపోగు జాన్, నాయకులు ఆరేపల్లి సీతారాములు, రాయల కిరణ్, పుల్లారావు, హుస్సేన్, మోదుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైరా రూరల్, అక్టోబర్ 29: ఆదివారం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వెళ్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావు.. మార్గమధ్యలో వైరా మండల స్టేజి పినపాక వద్ద ఆదర్శ రైతు తన్నీరు గోపాలరావును పలకరించారు. మదన్‌లాల్‌కు మద్దతు తెలపాలని కోరారు.

వైరా రూరల్, అక్టోబర్ 29: మండలంలోని సిరిపురం గ్రామంలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. పార్టీకి అత్యధిక ఓట్లు పడేలా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించింది. పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు కామినేని శ్రీనివాసరావు, మట్టూరు సత్యనారాయణ, పుచ్చకాయల బాబు, గుంటుపల్లి ముఖేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

### మృతులకు నివాళి

కారేపల్లి,అక్టోబర్ 29: స్థానిక భరత్‌నగర్ కాలనీకి చెందిన సుతారి మేస్త్రీ చెవుల నాగేశ్వరరావు(52) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతదేహాన్ని బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, నాయకులు జడల వసంత, షేక్ గౌసుద్దీన్, ఆదెర్ల రాములు, మణికొండ నాగేశ్వరరావు, చెవుల చందు తదితరులు పాల్గొన్నారు.

వైరా టౌన్, అక్టోబర్ 29: పట్టణంలోని 11వ వార్డు సోమవరం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడు కాంపల్లి వెంకట్(58) గుండెపోటుతో మృతిచెందారు. మృతదేహాన్ని బానోత్ మదన్‌లాల్ సందర్శించి నివాళి అర్పించారు. వెంకట్ కుటుంబీకులను ఓదార్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ స భ్యుడు కట్టా కృష్ణార్జున్‌రావు, ఏఎంసీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, నాయకులు భూమాత కృష్ణమూర్తి, కాపా మురళీకృష్ణ, వనమా విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నగదు, మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నజర్

ఖమ్మం రూరల్, అక్టోబర్ 29: నగదు, మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో వెంకటకృష్ణ తెలిపారు. ఖమ్మం రూరల్ మండల కేంద్రం నుంచి మహబూబాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఆదివారం ఎస్సై సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు. అటువైపుగా వెళుతున్న ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రధాన జాతీయ రహదారులుమొదలుకొని గ్రామాలకు వెళ్లే ప్రతి వాహనాన్నీ తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు.

## 'పేద విద్యార్థులకు చేయూత అభినందనీయం'

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 29: చదువుకు పేదరికం అడ్డుకాకుడదనే అనే ఆశయంతో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఐఐఐటీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనందిస్తుండడం అభినందనీయమని డీఈవో సోమశేఖరశర్మ పేర్కొన్నారు. పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంస్థ సమకూర్చిన రూ.1.15 లక్షల విలువైన చెక్కులను పేద విద్యార్థులకు అందజేశారు.